మాతృభాష గొప్పతనాన్ని చాటాలి

● అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో వక్తలు 8


'ఇంటర్' పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

సిద్దిపేట కలెక్టరేట్ ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మనుచౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో సీపీ అనురాధతో కలిసి ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు, రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 43 పరీక్ష కేంద్రాల్లో 20,595 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. అన్ని కేంద్రాల్లో ముందుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎవరూ సెల్‌ఫోన్ తీసుకుని రాకూడదని స్పష్టం చేశారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. కేంద్రాల వద్ద ఫస్ట్‌ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగిన మందులతో మెడికల్ ఆఫీసర్, ఆశాలను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్‌శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్ల వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పల్వాన్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మను చౌదరి, పక్కన సీపీ అనురాధ

... నీతి మంతులు నిత్యము జ్ఞాపకములో నుందురు (కీర్తనలు-112:6)



చెరగని చిరునవ్వుతో, ఆప్యాయత అనురాగాలతో కుటుంబ ప్రగతికై పరితపించి మా హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన

కీ॥శే॥ కర్రోల్ల భాస్కర్ గారు B.E. Civil

తేది 14-02-2025 రోజున ప్రభువు నందు నిద్రించినారని తెలుపుటకు చింతిస్తూ...

తేది : 22-02-2025 రోజున మ॥ 12.00 గం॥లకు జ్ఞాపకార్థకూడిక నిర్వహించబడును. కావున బంధువులు సకాలంలో విచ్చేసి పరిశుద్ధత కల్పించండి.

బాధతప్త హృదయాలతో...

భార్య : కర్రోల్ల అరుణ SGT, Teacher

కూతుర్లు-అల్లుండ్లు : మల్లిపూడి సమీర-ఆనంద బాబు (M.Tech, RLY. Engineer)

డా॥ మద్దెల సౌమ్యప్రియ-శివకుమార్ MS (Australia)

మనుమరాలు : మల్లిపూడి అర్షిక

మరియు బంధుమిత్రులు

కీ॥శే॥ కర్రోల్ల భాస్కర్ గారు

జననం : 05-06-1965 మరణం : 14-02-2025

కార్యస్థలం : శాంతిభవన ఫంక్షన్ హాల్, SBI బ్యాంక్ దగ్గర, అంగడి బజార్, చేర్యాల, జి॥ సిద్దిపేట సెల్ : 9618110750, 8106946952

బర్డ్‌ఫ్లూ భయం

జిల్లాలో చికెన్, గుడ్లకు దూరంగా ప్రజలు

- ఫ్లూ ఆనవాళ్లు లేకున్నా జంకుతున్నవైనం
- పడిపోతున్న ధరలు
- వెలవెలబోతున్న దుకాణాలు
- మటన్, చేపలకు పెరిగిన గిరాకీ

వారంతో సంబంధం లేకుండా చికెన్ ముక్క లేనిదే ముద్ద దిగని వారంతా.. ఇప్పుడు చికెన్ పేరు ఎత్తితేనే వామ్మో.. అంటున్నారు. శుభకార్యాల్లో, చికెన్ బిర్యానీ అమితంగా తినేవారు ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. జిల్లాలో బర్డ్‌ఫ్లూ ఆనవాళ్లు లేకపోయినా కూడా గుడ్లు, చికెన్ తినేందుకు ఆసక్తి కనబరచడం లేదు. ఫలితంగా బిర్యానీ సెంటర్లలో, చికెన్, గుడ్ల కేంద్రాల్లో 70 శాతానికి పైగా అమ్మకాలు పడిపోయాయి. బాయిలర్ చికెన్‌కు దూరంగా ఉన్న మాంసాహార భోజన ప్రియులు ప్రత్యామ్నాయంగా నాటుకోళ్లు, మటన్, చేపలపై ఆసక్తి చూపుతున్నారు.

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి21 (ఆంధ్రజ్యోతి)


సిద్దిపేట జిల్లాలోని ఓ పౌల్ట్రీ ఫాంలో బాయిలర్ కోళ్లు

నెలక్రితం స్కిన్‌లెస్ చికెన్ కిలో రూ.240 ధర ఉండేది. మెల్లమెల్లగా రూ. 10 నుంచి రూ.20 తగ్గుతూ రూ. 220 వరకు చేరింది. బర్డ్‌ఫ్లూ వల్ల 15 రోజులుగా ధరలు తగ్గుతూ చివరికి కిలో రూ.160కి చేరింది. ఫామ్‌గేట్ ధర రూ. 80 కాగా, రిటైల్‌లో 103, విత్ స్కిన్ 145కు పడిపోయింది. నెల క్రితం ఒక ట్రే గుడ్లు (30గుడ్లు) ధర రూ. 180 ఉండగా, ఇప్పుడు రూ. 150కి చేరింది. నెలక్రితం రూ.7 ఉన్న గుడ్డు ధర ఇప్పుడు రూ.5కు చేరింది. అయినా కూడా ప్రజలు ఆసక్తి చూపడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే పౌల్ట్రీ రంగం కుదేలవుతుందని పౌల్ట్రీ నిర్వాహకులు, రైతులు ఆందోళన చెందుతున్నారు.

జిల్లావ్యాప్తంగా కొందరు రైతులు సొంతంగా పెట్టుబడి పెట్టి బాయిలర్ కోళ్లను పెంచుతూ 15 నుంచి 20 పలు కంపెనీల పేర్లతో కోళ్ల పెంపకాన్ని కొనసాగిస్తున్నారు. జిల్లాలో 900కు పైగా పౌల్ట్రీలుండగా, 80 లక్షలకు పైగా కోళ్లున్నాయి.

మిగతా 8వ పేజీలో...



నిరభ్యంతరంగా చికెన్ తినొచ్చు

- జిల్లాలో బర్డ్‌ఫ్లూ లేదు.. ఎవరూ ఆందోళన చెందొద్దు
- బృందాలతో కోళ్ల ఫారాల తనిఖీ
- జాగ్రత్తలపై యజమానులకు, రైతులకు అవగాహన కల్పిస్తున్నాం
- 'ఆంధ్రజ్యోతి'తో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వెంకట్‌రెడ్డి



సిద్దిపేట కలెక్టరేట్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బర్డ్‌ఫ్లూ అనేది వదంతలు మాత్రమేనని, ఎక్కడా అలాంటి పరిస్థితి లేదని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు. జిల్లాలో 60 లేయర్, 270 వరకు బాయిలర్ కోళ్ల ఫారాలున్నాయని, దాదాపు జిల్లాలో కోటి కోళ్లు ఉన్నాయి. ఎక్కడా బర్డ్‌ఫ్లూ లేదని తేల్చారు. పశుసంవర్ధక క్షేత్రస్థాయి వైద్యులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఫాంలలో సాధారణంగా 3, 4 కోళ్లు చనిపోవడం సహజమని తెలిపారు. ఇక ఇప్పటికే పశువైద్యులు కోళ్లఫారాల నిర్వాహకులతో సమావేశమై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించినట్లు చెప్పారు. ఫాంలలోకి ఇతర వ్యక్తులను రానివ్వకూడదని, దాణా వాహనాలను కూడా దూరంగా ఉంచాలని చెప్పారు. ఇమ్యూనిటీ పెంచే మెడిసిన్ తప్పకుండా వాడాలని సూచించారు. ముందుజాగ్రత్తగా కోళ్లకు టీకాలు వేయించాలన్నారు. కోళ్లకు, పక్షులకు మాత్రం ఈతరహా వైరస్ సోకుతుందని, కోళ్ల నుంచి మనిషికి సోకే అవకాశంలేదన్నారు. పచ్చిమాంసం, కోడి సంబంధించిన ఇతర అవయవాలను పచ్చిగా తినకూడదని, బాగా ఉడికించిన తర్వాతనే నిరభ్యతరంగా తినవచ్చని ఆయన సూచించారు.

చిగురించిన ఆశలు

- చేనేత కార్మికుల రుణమాఫీకి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్
- డీసీసీబీలకే పరిమితమంటున్న సర్కారు
- జిల్లాలోని ఐదు సొసైటీల్లో బకాయిలు
- నాలుగు సొసైటీలకే అర్హత
- దుబ్బాకపై అయోమయం



దుబ్బాక చేనేత సహకార సంఘం భవనం

దుబ్బాక, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల రుణమాఫీ చేస్తామని ప్రకటించడంతో జిల్లాలోని చేనేతల్లో ఆశలు చిగురించాయి. జిల్లాలోని 14 సొసైటీల్లో కేవలం ఐదు సహకార సంఘాల్లోనే రుణాలు ఉన్నాయి. ప్రభుత్వ ప్రకటన ఆ సొసైటీల వరకే పరిమితం కానుంది. ఆత్మహత్యలు, ఆకలిచావులతో తల్లడిల్లన దుబ్బాక చేనేత సహకార సంఘంలోని రుణమాఫీ మాత్రం ఎటూ తేలడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం డీసీసీబీలోని రుణాలనే మాఫీ చేస్తుండడంతో దుబ్బాక చేనేత సహకార సంఘం డీసీసీబీ రుణాన్ని తీర్చడానికి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అప్పు పొందడం శరాఘాతంగా మారింది. ప్రస్తుతం జిల్లాలోని రూ.2కోట్ల వరకు రుణమాఫీకి ప్రతిపాదనలను జిల్లా అధికారులకు పంపారు.

దుబ్బాక సొసైటీ నుంచి రూ.1.10లక్షలు, సిద్దిపేట ప్రాజెక్టు సొసైటీ రూ.17లక్షలు, ఇర్కోడ్ సొసైటీ రూ.21లక్షలు, కోహెడ మండలం శ్రీరాములపల్లి రూ.8లక్షలు, హుస్నాబాద్ మండలం పొట్లపల్లి సొసైటీకి రూ.5లక్షల వరకు అప్పులున్నాయి. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. క్యాష్‌క్రెడిట్‌లోనే జిల్లా సహకార బ్యాంకు ద్వారానే రుణం తీసుకోవాల్సి ఉంటుంది. అత్యవసర పరిస్థితిలో దుబ్బాక చేనేత సహకారం సంఘం డీసీసీబీ బ్యాంకులో రుణాన్ని చెల్లిస్తేనే మరికొంత రుణం అందిస్తామని ప్రత్యేక ప్యాకేజీ ద్వారా సంఘాన్ని బలోపేతం చేస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. దీంతో అప్పటి మంత్రి కేటీఆర్ రూ.52లక్షల రుణాన్ని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందించారు.

దుబ్బాక నేతన్నకు మాఫీ ఫలం అందేనా?

దుబ్బాక చేనేత కార్మికుల దీనస్థితిని తెలుసుకున్న అప్పటి మంత్రి కేటీఆర్ దుబ్బాక చేనేత సహకార సంఘాన్ని 2018లో సందర్శించారు. చేనేతల పరిస్థితి చూసి చలించి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందంపై రుణాన్ని అందించేందుకు హామీనిచ్చారు. రూ.2కోట్ల రుణాన్ని అందించి, అప్పటికే అధునాతనమైన లెనిన్ వస్త్రాలను మార్కెట్‌లోకి తేవాలనే ఉద్దేశంతో ప్రోత్సహించాలనుకున్నారు. 2019 రూ.52లక్షలు స్టేట్‌ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పొందారు. మిగిలిన రుణం కోసం కాళ్లరిగేలా తిరిగితే ఎస్ఎఫ్‌సీ అధికారులు దుబ్బాక చేనేత సొసైటీ పేరుతో రూ.42లక్షలు డీసీసీ బ్యాంకులో, ఎస్‌బీఐలో రూ.9లక్షలు ఉన్నాయని వాటిని చెల్లిస్తే కానీ రుణం ఇవ్వబోమంటూ తిరకాసు పెట్టారు. చేసేదేమీ లేక ముందుగా వచ్చిన రూ.52లక్షలను బకాయిల చెల్లింపులకే కేటాయించారు. 2019లో ఉప ఎన్నికలు రావడం రాజకీయ పరిస్థితులు మారడంతో ప్రభుత్వం దుబ్బాకపై దృష్టిసారించలేదు. దీంతో ఎస్ఎఫ్‌సీ నుంచి సహకారం అందడం దేవుడెరుగు.. బకాయిల చెల్లింపులకే తీసుకున్న రుణం తడిసి మోపెడై రూ.1.10కోట్లకు పేరుకుపోయింది. సొసైటీలో ఆదాయంలేక, బకాయిలు చెల్లించలేక కార్మికులకు ఉపాధి సక్రమంగా లేక తల్లడిల్లుతున్నారు.

మరోసారి ప్రభుత్వం దృష్టికి

దుబ్బాక చేనేత సహకార పరిస్థితితో పాటు జిల్లాలోని సిద్దిపేట ఆదర్శ సొసైటీ పరిస్థితిని కూడా మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని భావించారు. 2018లో రుణాలు తీసుకున్న ఐదు సొసైటీల్లో సిద్దిపేట ఆదర్శ సొసైటీ కూడా ఉంది. ఈ సొసైటీ రూ.14లక్షలను డీసీసీబీలో రుణం తీసుకోగా 2019లో కార్మికులు చెల్లించారు. ఈ క్రమంలో మధ్యంతరంగా రుణాన్ని చెల్లించిన ఆదర్శసొసైటీతో పాటు రుణాలు చెల్లించేందుకు రుణం తీసుకున్న దుబ్బాక చేనేత సొసైటీ పరిస్థితిపై జిల్లా అధికారులు మరోసారి ప్రతిపాదనలు కూడా అందజేసినట్లు తెలిసింది. శుక్రవారం హైదరాబాద్‌లోని కమిషనర్‌తో జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా అధికారులు ప్రభుత్వానికి నివేదికను అందజేశారు. మరీ ఈ ప్రభుత్వమైనా దుబ్బాక చేనేతలపై జాలిచూపుతుందో లేదో చూడాలి.

జహీరాబాద్ సబ్ రిజిస్ట్రార్ సస్పెండ్

గజ్వేల్/జహీరాబాద్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): జహీరాబాద్ సబ్ రిజిస్ట్రార్ అబ్దుల్ హఫీజ్‌ను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. గతంలో గజ్వేల్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న సమయంలో మార్కెట్ విలువను ఎక్కువ చేసి, ప్రభుత్వానికి నష్టం చేకూర్చారన్న ఆరోపణల నేపథ్యంలో చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ఓ రైతుకు చెందిన ఆరు సర్వే నంబర్లలోని భూమి నుంచి కాళేశ్వరం కాలువ వెళ్లడంతో అందుకు సంబంధించి మార్కెట్ విలువ తక్కువగా ఉంటే, ఎక్కువ చేసి ఇచ్చారని, తద్వారా నష్టపరిహారం అధికంగా అందిందని పభుత్వం గుర్తించింది. దీంతో ప్రస్తుతం జహీరాబాద్‌లో పనిచేస్తున్న హఫీజ్‌ను సస్పెండ్ చేసింది. సదరు సర్వే నంబర్లలో ఓ నంబర్‌కు రూ.3లక్షల మార్కెట్ విలువ ఉంటే మరో సర్వే నంబర్లో భూమికి రూ.18 లక్షల విలువ ఉంది. ఈ క్రమంలో సాఫ్ట్‌వేర్ రూ.18లక్షలకు మార్కెట్ విలువను చూపెట్టడంతోనే రూ.3లక్షల విలువ ఉన్న భూమికి సైతం రూ.18లక్షల నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించింది. విచారణ అనంతరం రైతుతో కుమ్మక్కై ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశారని గుర్తించారు. ఈ లోపం సాఫ్ట్‌వేర్‌దేనని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

రేపటి నుంచి గృహ నిర్మాణాలు

● జిల్లా హౌసింగ్ పీడీ దామోదర్‌రావు

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణాలను ఈనెల 23 నుంచి ప్రారంభిస్తున్నామని జిల్లా గృహ నిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్ దామోదర్‌రావు తెలిపారు. కుకునూరుపల్లి మండలంలో మెదినీపూర్ గ్రామం ఇందిరమ్మ ఇళ్ల పైలెట్ ప్రాజెక్టుకు ఎంపికైంది. శుక్రవారం పీడీ దామోదర్‌రావు గ్రామాన్ని సందర్శించారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఇందిరమ్మ ఇళ్లను ఎంత స్థలంలో నిర్మించుకోవాలి. ప్రభుత్వం ఇచ్చే నిధుల వివరాలను, ఇంటి నిర్మాణం ఎలా ఉండాలి, ఎంత కాలంలో పూర్తి చేయాలో అవగాహన కల్పించారు. పలువురి సందేహాలను నివృత్తి చేశారు. గ్రామంలో 60 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఉన్నారని, వారందరూ నిర్మాణాలను చేపట్టాలని ఆయన కోరారు. మూడుదశలలో రూ. 5లక్షలు అందజేస్తామని, ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించే వారికి మాత్రమే నిధులు అందజేస్తామని తెలిపారు. అనంతరం కుకునూరుపల్లి రైతు వేదిక పక్కన నిర్మించబోయే మోడల్ ఇందిరమ్మ ఇల్లు స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కొండపాక, కుకునూరుపల్లి ఎంపీడీఓలు వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రవళిక పాల్గొన్నారు.


ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల సందేహాలకు సమాధానం ఇస్తున్న పీడీ దామోదర్‌రావు



రయ్.. రయ్

- నర్సాపూర్‌లో ఈ-వాహనాల హంగామా
- బీవీఆర్ఐటీ వేదికగా జాతీయస్థాయి పోటీలు
- 23న ప్రత్యేక ట్రాక్‌పై దూసుకెళ్లనున్న ఎలక్ట్రిక్ వాహనాలు
- వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొంటున్న 77 జట్లు

7

ఆంధ్రజ్యోతి



కార్ అండ్ బైక్ రేస్

ఫిబ్రవరి నెల కూపన్ నంబర్ - 2

పాఠకుని పూర్తి పేరు : ....

డోర్ నెంబరు : ....

వీధి పేరు : ....

గ్రామం / పట్టణం : ....

మండలం : ....

జిల్లా : ....

పోస్టల్ పిన్‌కోడ్ : ....

ఫోన్ నంబర్ : ....

నాలుగు నెలల్లో ఆంధ్రజ్యోతి డ్రాలో ఇది ఫిబ్రవరి నెల రెండవ కూపన్ ఈ కూపన్‌లో మీ అడ్రస్ పూర్తి చేసి ఈ నెలలో ఇచ్చే మూడు కూపన్లను ఒక సెట్‌గా చేసి 2025 మార్చ్ నెల 10వ తేది నాటికి ఈ క్రింది అడ్రస్‌కు పోస్ట్ ద్వారా కాని, స్వయంగా కాని అందచేయవలెను.



నోట్ : సెట్‌గా కాకుండా విడిగా పంపిన కూపన్లు చెల్లవు.

* చట్ట ప్రకారం నిబంధనలు వర్తించును.

కూపన్లు పంపవలసిన చిరునామా

ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్

ప్లాట్ నం. 76, రోడ్ నం. 70, అశ్వని ఎన్‌క్లేవ్, హుడా హైట్స్, జర్నలిస్ట్ కాలనీ, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 034

Contact : DGM: 9985411028,ACM: 9985411026

ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు షురూ


ఎల్లమ్మ చెరువు వద్ద జరుగుతున్న పనులు

హుస్నాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : హుస్నాబాద్‌లోని కాకతీయులు నిర్మించిన ఎల్లమ్మ చెరువు రూపురేఖలు మారబోతున్నాయి. ఈ చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రూ. 18 కోట్లను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం మంజూరు చేయించి జనవరి 5న పనులకు శంకుస్థాపన చేశారు. మూడు రోజుల నుంచి ఈ పనులు ప్రారంభమయ్యాయి. దాదాపు 2వేల ఎకరాల ఆయకట్టు కలిగిన కాకతీయుల కాలంలో నిర్మించిన ఎల్లమ్మ చెరువు అభివృద్ధితో పాటు సుందరీకరణ పనులు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో దీనిని మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చేందుకు రూ. 6కోట్లు మంజూరు చేశారు. అయితే ఆ పనులు అనుకున్న మేర జరగలేదు. తదనంతరం టూరిజం శాఖ రూ. 2.50 కోట్లు మంజూరు చేయగా వాకింగ్ ట్రాక్, లైటింగ్, కట్ట ఆధునీకరణ పనులు చేపట్టి మధ్యలోనే నిలిపివేశారు. ప్రస్తుతం చెరువు అభివృద్ధితో పాటు పర్యాటక స్థలంగా మార్చేందుకు రూ.18 కోట్లు కేటాయించారు. చెరువు సుందరీకరణం లో భాగంగా ఎంట్రీ ఆర్చి, చెరువు కట్టకు గ్రాస్, వ్యూడెక్, గ్లాస్ బ్రిడ్జి, ప్లే ఏరియా, తదితర పనులతో పర్యాటకంగా తీర్చిదిద్దనున్నారు.


ఎల్లమ్మ చెరువు గ్లాస్ బ్రిడ్జి (మోడల్)

ప్రజలకు అండగా కాంగ్రెస్ సర్కార్

● గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి

గజ్వేల్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ సర్కార్ అన్నివర్గాలకు అండగా నిలుస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలోని ఆయన స్వగృహంలో మోకు దెబ్బ గౌడ జనహక్కుల పోరాట సమితి-2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అలాగే పోస్టాఫీస్‌ను ఐవోసీలోని మొదటి ఫ్లోర్ నుంచి గ్రౌండ్ ఫ్లోర్‌కు తరలించేందుకు కృషి చేసిన నర్సారెడ్డిని పోస్టాఫీస్ సిబ్బంది శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తదితరులున్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

ధూళిమిట్ట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొండాపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు, షీటీమ్ సభ్యులు విద్యార్థులకు మహిళా చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఏఎస్సై విజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలిసి తెలియని వయస్సులో సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. తాత్కాలిక ఆనందాల కోసం జీవితకాల సంతోషాలను దూరం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామచంద్రం, ఉపాధ్యాయులు, షీటీమ్ సభ్యులు సదయ్య, ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


చేర్యాల : ఐనాపూర్ జడ్పీఎస్ఎస్‌లో విద్యార్థులు

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

చిన్నకోడూరు/తొగుట/చేర్యాల ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : చిన్నకోడూరు మండలం విఠలాపూర్ ప్రాథమిక పాఠశాల, తొగుట మండలం గుడికందుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొమురవెల్లి మండలం అయినాపూర్ జడ్పీఎస్ఎస్‌లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బోధనలో ఉత్తమ ప్రతిభ కనచర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేసి, అభినందించారు.


తొగుట : గుడికందుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



కుకునూరుపల్లి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుడిగా నియామకమైన బైరీ శంకర్ ముదిరాజును కుకునూరుపల్లి మండల ఆ పార్టీ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కోరే సంతోష్, రెడ్డమైన లింగం, మందరాజు, గాండ్ల భాను తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి : డీబీఎఫ్


డిప్యూటీ తహసిల్దారుకు వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

గజ్వేల్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గజ్వేల్ డిప్యూటీ తహసిల్దార్ భార్గవ్‌కు డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణుతో కలసి శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్‌లో కేవలం 7శాతం నిధులు మాత్రమే కేటాయించారని, రానున్న బడ్జెట్‌లోనైనా 15శాతం కేటాయించి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

చలివేంద్రం ప్రారంభం

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేశిరెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్‌లో అమర శ్రీనివాస్ జ్ఞాపకార్థం అతని సోదరుడు అమర రాము ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. నేతలు బంగ్లా శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారెడ్డి, జనార్దన్‌రెడ్డి, అజీజ్, పాషా, హరి, ప్రసన్నారెడ్డి, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



మహా శివరాత్రి శుభాకాంక్షలతో

ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SUPER HIT నేడే చూడండి



తమిళ వర్షన్

ASIAN SURESH ENTERTAINMENT LLP

SUPER HIT నేడే చూడండి



విమల్ 70ఎంఎం - బాలానగర్
సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
జగదాంబ 70ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

SUPER HIT నేడే చూడండి



టికెట్ ధర కేవలం రూ. 150/- మాత్రమే

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.15

ASIAN SURESH ENTERTAINMENT LLP

SUPER HIT నేడే చూడండి
సింగిల్ స్క్రీన్: 99/-, మల్టీప్లెక్స్: 149/-



శాంతి 70ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.30,2.30

DEEPA ARTS

విజయవంతమైన 3వ వారం



సింగిల్ స్క్రీన్ టికెట్టు ధర రూ. 150/- మాత్రమే

సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4K Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

GEETHA FILM DISTRIBUTORS

విజయవంతమైన 6వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4K Laser Projection & Dolby Atmos Sound
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
అంబ 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్ 2.30,9.30

క్రైం కార్నర్

పాముకాటుతో మహిళ మృతి


మంజ లక్ష్మి (ఫైల్)

చేర్యాల, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పాముకాటుకు గురై కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామానికి చెందిన మంజ లక్ష్మి (55) శుక్రవారం మృతి చెందింది. ఇంట్లో మధ్యాహ్నం నిద్రిస్తున్న క్రమంలో పాము కాటు వేసింది. కేకలు వేయడంతో చుటుపక్కలవారు గమనించి చికిత్స నిమిత్తం సిద్దిపేటకు తరలిస్తుండగా, మార్గంమధ్యలో మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇరువురు కుమారులు, కూతురుఉన్నారు.

పాదచారిని ఢీ కొన్న బైక్.. నలుగురికి గాయాలు

రామాయంపేట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): రామాయంపేట మండల పరిధి అక్కన్నపేట రైల్వేస్టేషన్ రహదారిపై జరిగిన ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది. ఇదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు శుక్రవారం బైక్‌పై వెళ్తూ ఎదురుగా పాదచారిని ఢీ కొట్టి కింద పడిపోయారు. దీంతో నలుగురికీ గాయాలు అయ్యాయి. వారిని 108లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.


ఇసుక డంపు వద్ద నిందితుడితో పోలీసులు

అక్రమ ఇసుక డంప్ స్వాధీనం

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను శుక్రవారం టాస్క్‌ఫోర్స్, కుకునూరుపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని మంగోల్ శివారులో హైదరాబాద్‌కు చెందిన చిరుకూరి నాగేశ్వరరావు 200 టన్నుల ఇసుక డంప్ చేశారన్న సమాచారంతో దాడులు చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసి, డంప్‌ను స్వాధీనం చేసుకున్నారు.


బోల్తాపడిన వాహనం

అదుపుతప్పి బొలెరో వాహనం బోల్తా

● ఒకరి మృతి, ఆరుగురికి తీవ్ర గాయాలు

నిజాంపేట, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): అదుపు తప్పి బొలెరో వాహనం బోల్తా పడి ఒకరు మృతి చెందగా, మరో ఆరుగురికి తీవ్ర గాయాలైన సంఘటన నిజాంపేట మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కర్ణాటకకు చెందిన కార్మికులు ఏపీ 25 ఎక్స్ 743 నంబర్ గల బొలెరో వాహనంలో రోడ్డుకు ఇరువైపులా సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. వాహనం శీర్యవాగు వద్దకు రాగా, అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో వాహనంలో ఉన్న కార్మికుడు అమ్రేష్(28) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు ఘటనాస్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హాష్ ఆయిల్ పట్టివేత

రామచంద్రాపురం టౌన్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): హాష్ ఆయిల్ రవాణా చేస్తుండగా, రామచంద్రపురం పోలీసులు పట్టుకున్నారు. సీఐ జగన్నాథ్ కథనం ప్రకారం.. ఒడిషా రాష్ట్రానికి చెందిన చంద్రశేఖర్ వైజాగ్‌లో మూడు కిలోల హాష్ ఆయిల్‌ను పుణేకు చెందిన గౌరవ్‌కు విక్రయించాడు. అతను వైజాగ్ నుంచి పుణేకు బస్సులో వెళ్తుండగా, లింగంపల్లి కూడలి వద్ద శుక్రవారం పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

అత్యాచారం కేసులో నిందితుడి రిమాండ్


నిందితుడు మహ్మద్ ఖలీమ్

సంగారెడ్డి క్రైం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లాలో కలకలం రేపిన బాలిక అత్యాచారం కేసులో నిందితుడిని శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు సంగారెడ్డి రూరల్ ఎస్ఐ రవీందర్ తెలిపారు. సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామ శివారులోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో గురువారం రాత్రి బాలిక అత్యాచారానికి గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో సదాశివపేట పట్టణానికి చెందిన మహ్మద్ ఖలీమ్ అలియాస్ నావేద్(24) అదే రోజు అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రవీందర్ చెప్పారు. ఈ కేసులో నిందితుడు మహ్మద్ ఖలీమ్ అలియాస్ నావేద్ (24)ను పాత నేరస్థుడిగా పోలీసులు గుర్తించారు. గతంలో పలు దొంగతనాలు, ఒక రేప్ కేసులో నిందితుడుగా ఉన్నాడు. సదాశివపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో, బోరబండ, బీడీఎల్ భానూర్ పోలీస్‌స్టేషన్‌లలో పరిధిలో నిందితుడు ఖలీమ్‌పై నాలుగు కేసులు ఉన్నాయి. ఆ కేసుల్లో జైలుకు వెళ్లి బయటకు వచ్చాడు. సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామ శివారులోని డబుల్ బెడ్‌రూంలలో అతని అక్కాబావ వద్ద కొన్ని రోజులుగా ఉంటున్నాడు.


108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి వెళ్తున్న తండ్రీకొడుకులు

గాయాలతో ఆస్పత్రికి వస్తే పట్టించుకోలె..

కొల్చారం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): తీవ్ర గాయాలతో ఆస్పత్రికి వచ్చిన ఓ బాధితుడిని ఎవరూ పట్టించుకోలేదని ఆరోపణలు వచ్చాయి. మండలంలోని సంగాయిపేటకు చెందిన బద్రి మల్లేశం, అతని తండ్రి వెంకటేశం రంగంపేటకు కిరాణా సామగ్రి కొనుగోలు చేసేందుకు వచ్చారు. మల్లేష్‌కు మూర్ఛ వచ్చి కిందపడటంతో ముఖానికి తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడున్న వారు ఆటోలో రంగంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అక్కడి సిబ్బంది ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆస్పత్రి బయటే నిలబడాల్సి వచ్చింది. అయితే, ఆస్పత్రి సిబ్బందే 108కు ఫోన్ చేస్తే అరగంట తర్వాత వచ్చింది. గాయపడిన మల్లేష్‌ను అందులో మెదక్ ఆస్పత్రికి తరలించారు. అయితే, ముఖానికి తీవ్ర గాయాలై రక్తం కారుతున్నా.. వైద్య సిబ్బంది పట్టించుకోలేదని.. అధికారులు స్పందించి ఆస్పత్రిలో ప్రజలకు వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రయ్.. రయ్

నర్సాపూర్‌లో ఈ-వాహనాల హంగామా

- బీవీఆర్ఐటీ వేదికగా జాతీయస్థాయి పోటీలు
- 23న ప్రత్యేక ట్రాక్‌పై దూసుకెళ్లనున్న ఎలక్ట్రిక్ వాహనాలు
- వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొంటున్న 77 జట్లు
- ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి
- ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీల్లో ప్లేస్‌మెంటుకు అవకాశం


విద్యార్థులు తయారు చేసిన వాహనాలను పరీక్షిస్తున్న ప్రతినిధులు



నర్సాపూర్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): కొంత దూరం బురద.. మరికొంత దూరం గుంతలు.. ఇంకొంత దూరం ఎత్తైన ప్రాంతం.. ఆ తర్వాత రాళ్లరప్పలు.. అనంతరం నీళ్లు ఇలా అన్ని రకాలుగా ప్రత్యేకంగా తయారు చేయించిన 3.8 కిలోమీటర్ల ట్రాక్‌పై దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జట్లు ఎలక్ట్రిక్ వాహనాలతో రయ్.. రయ్‌మని రేసులో పాల్గొనను న్నాయి. ఈ-బాజా సే ఇండి యా-2025 పేరిట మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కళాశాలలో నిర్వహిస్తున్న ఎలక్ట్రిక్ వాహనాల కార్ రేస్ కార్యక్రమం గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ జాతీయ స్థాయి పోటీలను ఈవెంట్ సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజనీర్స్ ఇండియా, శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో బీవీఆర్ఐటీ కళాశాల నిర్వహిస్తున్నది. 25 వరకు కార్యక్రమం కొనసాగనున్నది. ఈ జాతీయ స్థాయి పోటీలకు రెండోసారి బీవీఆర్ఐటీ కళాశాల వేదికైంది. దక్షిణ భారతదేశంలో మొదటిసారిగా రాష్ట్రంలో బీవీఆర్ ఐటీ కళాశాల ఈ పోటీలకు వేదికగా నిలిచింది. గతేడాది నిర్వహించిన తీరుకు మెచ్చి రెండోసారి అవకాశం దక్కగా పోటీలు ప్రారంభమయ్యాయి.

ఒక్కో జట్టులో 30 మంది విద్యార్థులు

ఈ పోటీల్లో దేశంలోని ఆయా రాష్ట్రాల నుంచి 77 జట్లు పాల్గొంటున్నాయి. తెలంగాణ నుంచి-2, ఆంధ్రప్రదేశ్-2, అత్యధికంగా మహారాష్ట్ర-23, తమిళనాడు-17 జట్లు పాల్గొంటున్నాయి. ఒక్కో టీంలో 25 నుంచి 30 మంది వరకు విద్యార్థులు ఉన్నారు. పోటీల్లో పాల్గొనే జట్లే వాహనాలను సొంతంగా తయారు చేసి వాటి పనితీరు, వాటి సామర్థ్యంతో పాటు సాంకేతిక అంశాలను వివరించి ప్రదర్శించాలి. శుక్రవారం విద్యార్థులు తయా రు చేసిన వాహనాలను పరిశీలించి సాంకేతిక అంశాలను పరిశీలించారు. బ్రేక్ టెస్టు, రేయిన్ స్టోమ్ టెస్టు, డిజైన్, ఇన్నోవేషన్, వాలిడేషన్, అక్సిలరేషన్ తదితర వాటిని సాంకేతిక నిపుణులు పరీక్షించారు. అయితే ఈ వాహనాల తయా రు చేయడానికి విద్యార్థులకు ఆయా కాలేజీల సహకారంతో పాటు పలు సంస్థలు, పరిశ్రమలు ఆర్థిక సహాయం అందించాయి. విద్యార్థులు రూపొందించిన ఒక్కో ఎలక్ట్రిక్ వాహన ఖర్చు రూ.4 నుంచి 11 లక్షల వరకు ఉంది.


ప్రాథమిక పరీక్షలో నెగ్గిన పుణె బృందం

ఇంధనానికి ప్రత్యామ్నాయంగా..

దేశంలో పెట్రోలు, డీజిల్ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా నూతన సాంకేతికతతో ఎలక్ట్రికల్ వాహనాల తయారీ, విద్యార్థుల ప్రతిభను వెలికితీసి ప్రాక్టికల్ నాలెడ్జిని బయటపెట్టి కొత్తకొత్త ప్రయోగాల ద్వారా దేశానికి ఉపయోగపడేలా వాహనాలను రూపొందించడమే ఈ- బాజా సే ఇండియా ధ్యేయం. విద్యార్థులు తయారు చేసిన వాహనాలకు అన్ని పరీక్షలు నిర్వహించిన తర్వా త వాటి ఆమోదం అయ్యాక 23వ తేదీన నర్సాపూర్ సమీపంలోని చెరువు ప్రాంగణంలో ప్రత్యేకంగా వేసిన ట్రాక్‌పై నాలుగు గంటల పాటు పోటీ పడతాయి. తాము రూపొందించిన కారుతో ఈ ట్రాక్‌ను విజయవంతంగా పూర్తిచేసిన జట్టు విజేతగా నిలుస్తుంది. వారి కి భారత ప్రభుత్వం ప్రోత్సాహక బహుమతిని అందజేస్తుంది. ఈ పోటీలు పూర్తయ్యాక ప్రముఖ ఆటోమొబైల్ పరిశ్రమలు 24, 25తేదీలలో ఇక్కడే ప్లేస్‌మెంటు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కూడా కల్పిస్తారు. ఇంత కఠినమైన పోటీల్లో విద్యార్థినులు సైతం పాల్గొనడం విశేషం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బీమవరానికి చెందిన విష్ణు మహిళ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన 25 మంది విద్యార్థినులు ప్రత్యేకంగా నిలుస్తున్నారు. మిగ తా టీంలలో పురుషులు, స్త్రీలు ఇద్దరు కలిసి ఉండగా ఈ టీంలో మాత్రం మొత్తం మహిళలే ఉన్నారు.


బీవీఆర్ఐటీ కాలేజీ బృందం

కఠినమైనా సత్తా చాటాలని వచ్చాం



ఈ పోటీలు ఎంతో కఠినమైనవి అయినా మేము పురుషులతో సమానంగా సత్తా చాటాలనే ఉద్దేశంతో వచ్చాం. మా బృందంలో మొత్తం 25 మంది విద్యార్థినులం ఉన్నాం. మేమే సొంతగా వాహనం తయారు చేయడంతో పాటు ట్రాక్‌పై డ్రైవింగ్ కూడా మహిళనే చేస్తుంది. వాహనానికి రూ.4.5 లక్షల వరకు ఖర్చయింది. మా కాలేజీ యాజమాన్యంతో పాటు కొన్ని సంస్థలు ఆర్థిక సహాయం చేసి ప్రోత్సహించాయి.

- సురేఖ, బీమవరం మహిళా ఇంజనీరింగ్ కాలేజీ టీం కెప్టెన్

పోటీలతో ప్రతిభ వెలుగులోకి..



దేశస్థాయిలో నిర్వహించే పోటీలను బీవీఆర్ఐటీలో నిర్వహించడం ఆనందంగా ఉంది. ఈ పోటీలలో పాల్గొని సత్తా చాటే అవకాశం రావడం గ్రేట్‌గా ఫీల్ అవుతున్నాం. పుస్తకాలలో చదివిన చదువుకు పదును పెట్టి కొత్తకొత్త ఆలోచనలతో మేము తయారు చేసిన వాహనం ప్రదర్శించే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. మా వాహనానికి రూ.11 లక్షలు ఖర్చు అయింది.

- శివ, బీవీఆర్ఐటీ కాలేజీ బృందం కెప్టెన్


మహిళాశక్తి క్యాంటీన్ నిర్వాహకులతో బిహార్ అధికారుల బృందం

మెప్మా పథకాలు భేష్..

● మున్సిపాలిటీని సందర్శించి బిహార్ బృందం

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 21: రాష్ట్రంలో అమలవుతున్న మెప్మా పథకాలు మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతాయని బీహార్ రాష్ట్ర అధికారులు కితాబునిచ్చారు. ఆ రాష్ట్ర రూరల్ డెవలప్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మెదక్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయానికి చేరుకున్న వారు కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కలుసుకున్నారు. స్థానికంగా మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు అమలవుతున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలో మహిళలు నడుపుతున్న స్టీల్‌బ్యాంక్, టైలరింగ్ సెంటర్, స్త్రీ శక్తి క్యాంటీన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ రాష్ట్రంలో సైతం మహిళల కోసం పథకాలు అమలు చేస్తున్నామని, కానీ ఇక్కడ మాత్రం ప్రవేశపెట్టిన పథకాలు వారు ఆర్థికంగా ఎదిగిందుకు కృషి చేస్తున్నట్లు గమనించామన్నారు. రుణాలతో పాటు బ్యాంకు లింకేజీల కోసం అధికారులు సహకరిస్తున్నట్లు తెలుసుకున్నట్లు చెప్పారు. ఇక్కడ విజయవంతంగా పథకాలు కొనసాగుతున్నాయని కితాబునిచ్చారు. బృందంలో బీహార్ రాష్ట్ర కమిటీ ఫైనాన్సియర్ సంజయ్‌మిశ్రా, రితీష్‌కుమార్, విద్‌ప్రకాష్, దీపక్ కుమార్, కునాల్, స్థానిక మెప్మా అధికారులు ఉన్నారు.

ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు

● ఉమ్మడి జిల్లాలో 180 మంది డ్రైవర్ల కొరత

● ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ప్రభులత



జహీరాబాద్, ఫిబ్రవరి 21: ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా రీజినల్ మేనేజర్ ప్రభులత పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డ్రైవర్లు, కండక్టర్లకు ఈ నెల 18 నుంచి శిక్షణ ఇస్తున్నారు. శుక్రవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ శిక్షణలో భాగంగా ప్రయాణికులతో ఆర్టీసీ సిబ్బంది నడుచుకునే విధానం, ఆదాయ మార్గాలను పెంచుకోవడం, ప్రమాదాల నివారణ, డీజిల్ ఆదా, టీం వర్క్, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పని చేయడం వంటి అంశాలపై శిక్షణ, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్నామన్నారు. త్వరలో ఏడుపాయల, ఝరాసంగంలో జాతరలు ఉన్నందున ఆయా డిపోల నుంచి 132 బస్సులు నడిపించనున్నట్లు తెలిపారు. ప్రయాణికుల డిమాండ్‌ను బట్టి అదనపు బస్సులు నడుపుతామన్నారు. ఉమ్మడి జిల్లాలో 180 మంది డ్రైవర్ల కొరత ఉందన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


తూప్రాన్ ఆసుపత్రి తనిఖీ చేస్తున్న కమిషనర్ అజయ్‌కుమార్

కోడ్ ముగియగానే ఖాళీల భర్తీ

● వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్

తూప్రాన్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఆసుపత్రిల్లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులు భర్తీ చేసేందుకు ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ జే. అజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం తూప్రాన్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఆసుపత్రిల్లో మెటర్నిటీ సేవలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తూప్రాన్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రం సేవలు రోగులకు అత్యవసర సేవలు అందజేయాలని సూచించారు. తూప్రాన్ బ్లడ్ బ్యాంకు సేవలు ఉపయోగంలోకి తీసుకువచ్చేందుకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏఎన్ఎం, ల్యాబ్ టెక్నిషియన్ సేవలు వినియోగించుకోవాలని సూపరింటెండెంట్‌కు సూచించారు. ఆస్పత్రిలో ఓపీ, ఇన్‌పేషెంట్ సేవలు, ఫార్మసీ, ల్యాబ్‌లను పరిశీలించారు. రోగులతో మాట్లాడి అందుతున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ అమర్‌సింగ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అత్యాచార నిందితులను ఉరి తీయాలి

ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కే.ఏ.పాల్

సంగారెడ్డి రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): అభం శుభం తెలియని ఆరేళ్ల పాపను అత్యాచారం చేసిన నిందితులను ఉరితీయడమే సరైనదని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కే.ఏ.పాల్ అన్నారు. అత్యాచారానికి గురైన సంగారెడ్డిలోని సఖీ కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న బాలికను శుక్రవారం ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అత్యాచారానికి పాల్పడే వారిని దేశంలో కఠినంగా శిక్షించే చట్టాలు లేవని, అందువల్లే అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అత్యాచారాలు, భౌతిక దాడులు ఎక్కువయ్యాయని విమర్శించారు. అత్యాచారం చేసిన నిందితులు పారిపోకుండా పోలీసులు వెంటనే స్పందించి అరెస్టు చేసినందుకు వారిని అభినందిస్తున్నానని కేఏ పాల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మాకొద్దీ డంప్ యార్డ్

● 17వ రోజు ధర్నా, రాస్తారోకో


డంపుయార్డ్‌కు వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న ఆందోళనకారులు

గుమ్మడిదల, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): డంపుయార్డ్ మాకొద్దు... కంపుతో మేము ఉండలేమంటూ గుమ్మడిదల మండల ప్రజలు ఆందోళన కొనసాగిస్తూనే ఉన్నారు. శుక్రవారం 17వ రోజూ నిరసన చేపట్టారు. మెదక్- హైదరాబాద్ రోడ్డుపై మహిళలు, జేఏసీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. నల్లవల్లి, గుమ్మడిదల గ్రామాలలో డంప్‌యార్డ్‌కు వ్యతిరేకంగా రిలే నిరహర దీక్షలు కొనసాగించారు.

భూసర్వేను అడ్డుకున్న రైతులు

ప్యారానగర్ పరిధిలో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ కోసం చేపడుతున్న భూ సర్వేను రైతులు అడ్డుకున్నారు. డంపింగ్ యార్డ్‌కు కేటాయించిన స్థల పరిధిలో రైతుల వ్యవసాయ భూములు ఉన్నాయని, ఆ భూములను సర్వే చేసి హద్దులు చూపించే వరకు డంపిగ్ యార్డ్ పనులు ఆపాలని కొన్ని రోజుల క్రితం స్థానిక రైతులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు తాత్కాలిక స్టే ఇచ్చి, రైతుల భూములను పూర్తిస్థాయిలో సర్వే చేసి వారి భూముల హద్దులను చూపించే వరకు డంపింగ్ యార్డ్ పనులు ఆపాలని, నిర్ణీత సమయంలో భూ సర్వే చేయాలని ఆదేశించింది. దీంతో శుక్రవారం జిల్లా సర్వే ఏడీ ఐలేష్ ఆధ్వర్యంలో స్థానిక మండల రెవెన్యూ అధికారులతో కలిసి సర్వే చేపట్టేందుకు వచ్చారు. దీంతో సంబంధిత రైతులు, మండల జేఏసీ నాయకులు మద్దుల బాల్ రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్, వేణుగోపాల్ అక్కడికి వచ్చారు. పూర్వం ఉన్న హద్దుల ప్రకారమే సర్వే చేయాలని రైతులు కోరగా, తాము కోర్టు ఉత్తర్వులు, నిబంధనల ప్రకారమే సర్వే చేస్తామని అధికారులు చెప్పారు. అసంతృప్తి చెందిన రైతులు ఈ సర్వే డంపింగ్ యార్డ్ నిర్మిస్తున్న సంస్థకు అనుకూలంగా ఉందని, ఈ సర్వేను తాము ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించమని బహిష్కరించి వెళ్లిపోయారు. దీంతో చేసేదేమీ లేక అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారు. కార్యక్రమంలో తహసీల్దార్ గంగాభవానీ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నోరు మెదపకపోవడం విచారకరం

● ఎమ్మెల్యే సునీతారెడ్డి



నర్సాపూర్ దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నర్సాపూర్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): ప్యారానగర్ వద్ద ఏర్పాటు చేస్తున్న డంప్‌యార్డ్ వల్ల అటవీ ప్రాంతంతో పాటు గ్రామాలకు పెనుముప్పు ఉందని, డంపుయార్డ్‌కు వ్యతిరేకంగా ప్రజలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం మాట్లాడకపోవడం విచారకరమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పేర్కొన్నారు. డంప్‌యార్డ్ వద్దంటూ నర్సాపూర్‌లో నిర్వహిస్తున్న దీక్షల వద్దకు శుక్రవారం ఆమె వచ్చి, ఐదవ రోజు కూర్చున్న రిటైర్డు ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సాపూర్, గుమ్మడిదల ప్రాంతంలో కొన్ని రోజులుగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను గుర్తించి ఈ ప్రాంత ప్రయోజనాలు కాపాడుతూ డంపుయార్డు నిర్మాణం నిలిపివేయాలని డిమాండు చేశారు. ప్రభుత్వం ఇలాగే మొండిగా ఉంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యంగౌడ్‌తో పాటు రిటైర్డు ఉద్యోగులు గంగాధర్, విటల్, కిష్టయ్య, ధన్‌సింగ్, కృష్ణస్వామి, ముదిరాజ్ సంఘం నాయకులు కొండికుమార్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

రూ.1.60 కోట్ల విలువైన పెండింగ్ బిల్లులు.. సమస్యల పరిష్కారానికి టోల్‌ఫ్రీ నంబర్

● విద్యుత్ ఎస్ఈ అచ్చంపేట శంకర్

తూప్రాన్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బిల్లులను వినియోగదారులు వెంటనే చెల్లించాలని విద్యుత్‌శాఖ జిల్లా సూపరింటెండెంట్ అచ్చంపేట శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం తూప్రాన్ విద్యుత్ డివిజన్ కార్యాలయంలో డీఈ గరత్‌మంత్‌రాజ్‌తో కలిసి విలేకర్లతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 2500 గృహ, గృహేతర విద్యుత్ వినియోగదారుల కరెంటు బిల్లులు రూ. 1.60 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని నిరంతర విద్యుత్ సరఫరా కోసం డివిజన్ కార్యాలయాల్లో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేస్తున్నామని, 24 గంటలు సేవలు అందజేసేందుకు ముగ్గురు సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామన్నారు. వినియోగదారులకు ఏదైనా సమస్య ఉంటే 1912 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలన్నారు. సమావేశంలో ఏడీఈ శ్రీనివాస్, ఏఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఐఐటీహెచ్‌లో డేటా యాక్సిలరేషన్ సెంటర్

● మార్వెల్ సంస్థతో కలిసి ప్రారంభం

కంది, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): నెట్‌వర్క్ స్టోరేజ్ సెక్యూరిటీ టెక్నాలజీల పనితీరును మెరుగుపరిచే లక్ష్యంతో సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఐఐటీ హైదరాబాద్‌లో శుక్రవారం డేటాలో అగ్రగామి అయిన మార్వెల్ టెక్నాలజీ సంస్థ ప్రపంచంలోనే మొదటి డేటా యాక్సిలరేషన్ కేంద్రాన్ని ప్రారంభించింది. ఐఐటీహెచ్‌లోని కంప్యూటర్ సైన్స్ విభాగం పరిశోధకులతో కలిసి మార్వెల్ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ క్యారీ ఉస్సేరీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా ఐఐటీహెచ్, మార్వెల్ సంస్థలు ఉమ్మడి కోర్సులు, హ్యాండ్‌సన్ శిక్షణ సౌకర్యం, పరిశోధనలు చేయనున్నాయి. ప్రపంచాన్ని కనెక్ట్ చేసే డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ టెక్నాలజీని అందించడానికి మార్వెల్ సంస్థ సహకారంతో ముందుకు సాగుతామని ఐఐటీహెచ్ కంప్యూటర్ సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ తమ్మన తెలిపారు.

మాతృభాష గొప్పతనాన్ని చాటాలి

● అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో వక్తలు


సిద్దిపేటలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు, వక్తలు

సిద్దిపేట కల్చరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : సగర్వంగా మన భాష గొప్పతనాన్ని చాటాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరిచుకుని శుక్రవారం జిల్లాలోని పలు కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో మాతృభాష పరిరక్షణ, కర్తవ్యాలు అనే అంశంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందులో కళాశాల ప్రధానాచార్యులు సునీత, ముఖ్య వక్త పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీకళాశాల తెలుగుశాఖ సహాయ ఆచార్యులు కంజర్ల శ్రీలత, సిద్దిపేట ప్రభుత్వ కళాశాల తెలుగు విభాగాధిపతి మట్టా సంపత్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాతృ భాష ప్రాధాన్యత గురించి చర్చించారు. నేడు భాషలపై తగినంత ప్రేమ అవగాహన కోల్పోతున్నామని, దాని పర్యవసనం జాతి జీవనాడిని దెబ్బతీస్తుందన్నారు. మాతృభాషలపై ప్రజలూ స్వచ్ఛంద సంస్థలూ కలిసి చైతన్యం చేయవలసిన అవసరం ఉందని చెప్పారు. తెలుగు అధ్యాపకులు పిట్ల దాసు, నారోజు వెంకటరమణ, సంపత్ కుమార్, శైలజ, రామస్వామి, నరేశ్, నర్సింహులు, సాయిసురేశ్, రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

● వర్గల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ తెలుగు భాష ఆవశ్యకత, గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. నవోదయ విద్యాలయం లక్ష్యాల్లో ఒకటైన త్రిభాష సూత్రం అమలవుతుందన్నారు. తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు సామెతలు, పద్యాలు, జాతీయ గీతాలు పాడడంతోపాటు ఉపన్యాసాలు ఇచ్చారు.

● గజ్వేల్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): మాతృభాషను కాపాడుకుంటూనే పరభాషా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజూమ్ అన్నారు. శుక్రవారం ఆ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గణపతిరావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వెంకటేశ్, తెలుగు విభాగం అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.


గజ్వేల్: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నిఖత్ అంజూమ్

● మిరుదొడ్డి, ఫిబ్రవరి21 (ఆంధ్రజ్యోతి): మిరుదొడ్డి మోడల్‌స్కూల్‌లో మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అర్చనప్రియదర్శిని మాతృభాషపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.


ఆయిల్ పాం మొక్కలను పరిశీలిస్తున్న ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ

ఆయిల్ పాం సాగులో జాగ్రత్తలు పాటించాలి

● జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): వేసవి దృష్ట్యా ఆయిల్ పాం సాగులో తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఉద్యానవన అధికారిని సువర్ణ రైతులకు సూచించారు. సిద్దపేట రూరల్ మండలం చిన్నగుందవెల్లి గ్రామానికి చెందిన రైతు ఎల్లారెడ్డి ఆయిల్ పాం తోట ప్రమాదవశాత్తు దగ్ధం కాగా, వారికి డ్రిప్ ఇతర పరికరాలను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తోటల్లో చెత్త చెదారం ఉండకుండా చూసుకోవాలన్నారు. ఆయిల్ పాం సాగుపై ఆసక్తి కలిగిన రైతులు వారి వివరాలను వ్యవసాయ, ఉద్యానవన అధికారుల వద్ద నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయిల్ పాం జిల్లా ఇన్‌చార్జి అనిల్, ఉద్యానవన మండల అధికారి కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించాలి

● ఓయూ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కొండా నాగేశ్వర్


మాట్లాడుతున్న వైస్‌ప్రిన్సిపాల్ ప్రొ. కొండా నాగేశ్వర్

చేర్యాల, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : వార్షిక పరీక్షలపై విద్యార్థులు భయాందోళన వీడాలని, మానసిక ఒత్తిడిని అధిగమిస్తే విజయం తథ్యమని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్ అన్నారు. పీఎంశ్రీ కార్యక్రమంలో భాగంగా చేర్యాల మండలం ముస్త్యాల మోడల్ స్కూల్‌లో పదవ, ఇంటర్ విద్యార్థులకు 'వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలి.. మానసికస్థితి ఎలా ధృడపరుచుకోవాలి' అన్న అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రత వహించి ప్రణాళికా పరంగా చదువుకోవాలన్నారు. మానసిక ఒత్తిడి జయించేందుకు కొంత సమయం యోగా, ధ్యానానికి కేటాయించాలన్నారు. ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని ఛేదన కోసం నిరంతరం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జినుగు భిక్షం, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి కౌన్సెలింగ్


కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న చేర్యాల సీఐ శ్రీను

చేర్యాల, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన పలువురు వాహనదారులకు స్థానిక సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం చేర్యాల సీఐ శ్రీను కౌన్సెలింగ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతుండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఈ ఘటనల్లో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదన్నారు. ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అనంతరం వారిచే ప్రతిజ్ఞ చేయించారు. డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన వారిని విడతలవారీగా కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయికి పరిశోధన ప్రాజెక్టులు ఎంపిక


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

హుస్నాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తయారు చేసిన పరిశోధన ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి ప్రజెంటేషన్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి భిక్షపతి తెలిపారు. జిజ్ఞాస కార్యక్రమంలో భాగంగా నేల ఉత్పాదకతను పెంచడంలో జీవ ఎరువు అజోల్ల వాడకం, బేటీ బచావో బేటీ పడావో అనే రెండు అంశాలపై ప్రాజెక్టులు చేసినట్లు తెలిపారు. వీటిని తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పర్శవేని బాలరాజు, గుగులోతు విజయ, కుమారస్వామి, చంద్రమౌళి, అనిల్, అనిత, ఫాతిమా, సుధా మాధురి, రాజ్యలక్ష్మి, రమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.3 లక్షల విరాళం


రూ. 3లక్షల విరాళం అందజేసిన మేదిని జైపాల్‌రెడ్డి

వర్గల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : వర్గల్ మండలం మైలారం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయానికి మక్తా గ్రామానికి మేదిని జైపాల్‌రెడ్డి రూ.3 లక్షల విరాళం అందజేశారు. శుక్రవారం గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ నిర్వాహకులకు అందించారు. జైపాల్‌రెడ్డికి ముదిరాజ్ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా భద్రత, సైబర్ నేరాలపై అవగాహన


విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్

సిద్దిపేట కల్చరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : సిద్దిపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహిళల భద్రత, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నిరోధం అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిద్దిపేట త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్, సిద్దిపేట షీ టీమ్ బృందం విద్యార్థినులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకుని జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడిన తర్వాతనే వివాహం గురించి ఆలోచించాలన్నారు. సోషల్ మీడియా దూరంగా, సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దని, గూగుల్‌పే, ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడినవారు వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో షీటీం బాధ్యులు ఏఎస్ఐ కిషన్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ శ్వేత, మహిళా సాధికారత విభాగం బాధ్యులు డాక్టర్ సామ సువర్ణాదేవి, కిషోర్, హరిప్రసాద్, స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

మద్దూరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక వివాహాన్ని అధికారులు అడ్డుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో మైనర్ వివాహం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి ఆధ్వర్యంలో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు శుక్రవారం అక్కడికి వెళ్లి నిలిపివేశారు. అమ్మాయి, అబ్బాయి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి, అమ్మాయికి 18 ఏళ్లు నిండేదాక వివాహం చేయబోమని ఆమె తల్లిదండ్రులతో రాతపూర్వకంగా హామీ తీసుకున్నారు. అమ్మాయిని సిద్దిపేట సిడబ్ల్యూసీ ముందు హాజరుపరిచినట్లు తెలిపారు. వారి వెంట స్థానిక అధికారులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

పన్ను చెల్లించి పట్టణప్రగతికి సహకరించాలి

● గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ నర్సయ్య

గజ్వేల్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): ప్రజలు ఇంటి పన్ను, నల్లా బిల్లులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గొల్కొండ నర్సయ్య కోరారు. శుక్రవారం ఆయన స్వయంగా పన్ను బకాయిలను వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పన్నులు, బిల్లులు చెల్లించాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.


పన్ను వసూలు చేస్తున్న కమిషనర్

కబడ్డీ పోటీల్లో సిద్దిపేట జట్టు విజయం



మర్కుక్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్‌లో జరుగుతున్న 34వ సబ్ జూనియర్ అంతర్ జిల్లాల బాల బాలికల కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీల్లో సిద్దిపేట జిల్లా జట్టు తొలి విజయం నమోదు చేసింది. 20 పాయింట్ల తేడాతో పెద్దపల్లి జిల్లాపై విజయం సాధించినట్లు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ తెలిపారు. విజేత జట్టుకు ఏకలవ్య కబడ్డీ క్లబ్ అధ్యక్షులు కృష్ణయాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.

దుండగులపై చర్యలు తీసుకుంటాం : సీఐ



గజ్వేల్ రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఈత చెట్లను దహనం చేసిన దుండగులపై చర్యలు తీసుకుంటామని గజ్వేల్ సీఐ సైదా తెలిపారు. శుక్రవారం అహ్మదీపూర్ గౌడ సంఘం సభ్యుల ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించారు. చుట్టుపక్కల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీఐ సూచించారు.

డంపింగ్ యార్డులో అగ్నిప్రమాదం


డంపింగ్ యార్డులో దట్టంగా అలుముకున్న పొగ

గజ్వేల్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డులో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం డంపింగ్ యార్డులో అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో పెద్ద ఎత్తున పొగ వ్యాప్తి చెందింది. యార్డులోని పొడి చెత్త మొత్తం దగద్ధమైంది. గజ్వేల్ ఫైర్, మున్సిపల్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. డంపింగ్ యార్డు నుంచి వెలువడిన పొగతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

క్రైం కార్నర్

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

సిద్దిపేట క్రైం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన సిద్దిపేట పట్టణంలో చోటు చేసుకుంది. సిద్దిపేట టూటౌన్ సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం ములుగు కృష్ణ (42) తన భార్య, పిల్లలతో సిద్దిపేట పట్టణం వాసవినగర్‌లో నివాసం ఉంటున్నాడు. కృష్ణ గురువారం సాయంత్రం పని నిమిత్తం నర్సాపూర్‌కు వెళ్లి ద్విచక్ర వాహనంపై తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో నర్సాపూర్ చౌరస్తా సమీపంలో రోడ్డుపై నిలిచి ఉన్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో కృష్ణకు తీవ్రగాయాలు కాగా సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి భార్య హారిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మరో ఘటనలో..

గజ్వేల్ రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ(ఏటిగడ్డకిష్టాపూర్)లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏటిగడ్డ కిష్టాపూర్‌కు చెందిన నిమ్మరాజు కిషన్(38)కు భార్యతో పాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కిషన్‌కు మూడు రోజుల క్రితం మూర్ఛ రావడంతో కింద పడి తలకు గాయాలయ్యాయి. అతడిని వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఆరుగురికి జరిమానా

సిద్దిపేట క్రైం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఆరుగురిని పోలీసులు శుక్రవారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు ముందు హాజరుపరిచారు. విచారణ జరిపిన ఆయన వారికి రూ.9500 జరిమానా విధించారు.

కామన్ డైట్ మెనూ పాటించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్


వంటల నాణ్యతను పరిశీలిస్తున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్

సిద్దిపేట కల్చరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : సిద్దిపేట జిల్లా కేంద్రంలలోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ సందర్శించారు. తరగతి గదులు, భోజన, వంటశాలలు, డార్మెటరీని తనిఖీ చేశారు. పాఠశాలలో కామన్ డైట్ మెనూ తప్పకుండా పాటించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. పదవతరగతి, ఇంటర్ విద్యార్థులతో మాట్లాడుతూ సిలబస్, స్లిప్ టెస్టుల గురించి ఆరా తీశారు. విద్యార్థులను సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి వారి పురోగతిపై సంతృప్తిని వ్యక్తం చేశారు. రాబోయే పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు సలహాలు, సూచనలను చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భానుప్రకాష్, తహసీల్దార్ సలీం, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, జిల్లా వైద్యాధికారి పల్వాన్ కుమార్ తదితరులు ఉన్నారు.

తాగునీటిని వృథా చేయొద్దు

● సిద్దిపేట మున్సిపల్ కమిషనర్


నీటిని పొదుపుగా వాడుకోవాలని మహిళకు సూచిస్తున్న కమిషనర్

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి21(ఆంధ్రజ్యోతి): మంచి నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ సూచించారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని పలు కాలనీల్లో పర్యటిస్తూ పారిశుధ్య పనులను పరిశీలిరచారు. రంగదాంపల్లిలో తాగునీటిని వృథా చేయడం గమనించి సదరు ఇంటి యజమానులకు అవగాహన కల్పించారు. పట్టణానికి తాగునీటిని సరఫరా చేయడానికి ఎంతో కృషి చేయాల్సి వస్తుందని, ఖర్చుతో కూడుకున్నదని వివరించారు. నల్లాలకు మోటార్లు బిగించవద్దని, ఇంట్లో వెలువడే చెత్తను బహిరంగ ప్రాంతాల్లో వేయకుండా రోజు ఉదయాన్నే వచ్చే మున్సిపల్ చెత్త వాహనానికి అందజేయాలని కాలనీ వాసులకు సూచించారు.

నీటి నిల్వతో దోమల వ్యాప్తి : ఎంపీడీవో


రేబర్తిలో నిల్వ నీటిని పారబోయిస్తున్న ఎంపీడీవో రాంమోహన్

మద్దూరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : నీటి నిల్వతో దోమలు వృద్ధి చెందుతాయని, ఎప్పటికప్పుడు పారబోయాలని ఎంపీడీవో ఎస్.రాంమోహన్ సూచించారు. శుక్రవారం మండలంలోని రేబర్తి గ్రామంలో డ్రైడేను పురస్కరించుకుని పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి నిల్వ నీటిని పారబోయించారు. అనంతరం ఎంపీడీవో మాటాడుతూ గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో డ్రైడేను నిర్వహించాలన్నారు. దోమలతో అనేక రకాల వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. పరిశుభ్రత పాటించి దోమలను నివారించాలన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మాధవ్‌జాదవ్, వైద్యాధికారి స్టువర్ట్ సన్, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

బీజేపీ నూతన జిల్లా అధ్యక్షుడిని మార్చాలి

● పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఫిర్యాదు


బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ జిల్లా నాయకులు

సిద్దిపేట క్రైం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట జిల్లా నూతనంగా ఎన్నుకున్న జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ విషయంలో జిల్లా బీజేపీ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు హైదరాబాదులోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో పార్టీ ఎలక్షన్ ఆఫీసర్ ఎండం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ శివాజీకి మెమోరండం అందించారు. నూతనంగా ఎన్నుకున్న జిల్లా అధ్యక్షుడి విషయంలో మరోసారి ఆలోచించాలని కోరారు.

బర్డ్‌ఫ్లూ భయం

5వ పేజీ తరువాయి..

లేయర్ కోళ్ల నుంచి దాదాపుగా 15 లక్షలకు పైగా గుడ్ల ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. వీటిని సిద్దిపేట జిల్లాతో పాటుగా ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు ఎగుమతి చూస్తున్నారు. జిల్లాలో 3 వేలకు పైగా చికెన్ సెంటర్లు ఉండగా, ఈ దుకాణాల నుంచి దాదాపు 2లక్షల కోళ్లను విక్రయిస్తున్నారు. నాటుకోడి విషయానికి వస్తే మిగతా రోజుల కంటే ఆదివారం మాత్రం 4 వేలకు పైగా విక్రయం జరుగుతున్నది. జిల్లావ్యాప్తంగా 15 రోజుల నుంచి గిరాకీ లేక ఆయా దుకాణాలు వెలవెలబోతున్నాయి.

మటన్, చేపలకు పెరిగిన ఫుల్‌గిరాకీ

బర్డ్‌ఫ్లూ భయంతో మాంసాహార ప్రియులు మటన్, చేపల వైపు మొగ్గుచూపుతున్నారు. దీంతో మేక మాంసం, చేపలకు గిరాకీ పెరిగింది. వ్యాపారులు కూడా ఇదే అదునుగా అమాంతం ధరలు పెంచేశారు. గతంలో మేక, గొర్రె మాంసం కిలో రూ. 800 ఉండగా, పలుచోట్ల రూ.900తీసుకుంటున్నారు. పలు రకాల చేపలలో కిలోకు రూ.50 నుంచి రూ. 100 వరకు పెంచారు. 15 రోజుల నుంచి ఉత్పత్తి రావడం లేదంటూ చేపల పెంపకందారులు ధరలు పెంచడంతోనే వ్యాపారస్తులు కూడా పెంచినట్లు చెబుతున్నారు.

అబద్ధపు ప్రచారాలను నమ్మకూడదు



ఆంధ్రప్రదేశ్ నుంచి కోళ్లను మన దగ్గర దిగుమతి చేసుకునే అవకాశం లేదు. జిల్లాకు చెందిన పౌల్ట్రీ రైతుల వద్ద నుంచి కోళ్లను కొనుగోలు చేస్తున్నాం. ప్రజలు ఎవరు కూడా అనుమానపడకుండా చికెన్‌ను ధైర్యంగా తినవచ్చు. అబద్ధపు ప్రచారాలను నమ్మకుండా 80 శాతం ఉష్ణోగ్రతలో ఉడికించి తింటే ఏ వైరస్ అయినా చనిపోతుంది.

-ఎండీ మతీన్, చికెన్ సెంటర్ నిర్వాహకుడు

